विभागीय अनुभाग
राजभाषा खण्ड
डा. क. ........
कार्यालय........

रजिस्ट्री सं. डि २२१
Registered No. D. 221
రిజిస్ట్రీ సంఖ్య డి. 221

मूल्य: ५.०० रुपये
Price Rs. 5.00 Paise.
మూల్యము రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారముద్వారా ప్రచురింపబడినది

सं. २ नई दिल्ली गुरुवार ४ जुलै 1991/१३ आषाढ १९१३ शक खंड ६
No. 2 New Delhi Thursday 4th July, 1991/13th Ashadh, 1913 Saka Vol.-6
సంఖ్య 2 న్యూఢిల్లీ గురువారము 4 జూలై, 1991/13 ఆషాఢ, 1913 శక సంపుటము-6

MINISTRY OF LAW AND JUSTICE
LEGISLATIVE DEPARTMENT

New Delhi, 26th March, 1990/5 Chaitra 1912 Saka

The Translations in Telugu of the following, namely:-

(1) The Provincial Small Cause Courts Act, 1887 (Act 9 of 1887), (2) The Arbitration Act, 1940 (Act 10 of 1940), (3) The Prevention of Food Adulteration Act, 1954 (Act 37 of 1954), (4) The Indian Partnership Act, 1932 (Act 9 of 1932), (5) The Railway Property (Unlawful Possession) Act, 1966 (Act 29 of 1966) and (6) The Transfer of Property Act, 1882 (Act 4 of 1882) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative Texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయ పాలన మంత్రిత్వ శాఖ
(శాసన నిర్మాణ విభాగము)

న్యూ ఢిల్లీ, 26 మార్చి, 1990/5 చైత్ర 1912 శక

ఈ క్రింది చట్టములు, అనగా:-

(1) ప్రొవిన్షల్ స్మాల్ కాజ్ కోర్టుల యాక్టు, 1887 (1887లోని 9వ చట్టము), (2) ఆర్బిట్రేషన్ యాక్టు, 1940 (1940లోని 10వ చట్టము), (3) ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ్ అడల్టరేషన్ యాక్టు, 1954 (1954లోని 37వ చట్టము), (4) ఇండియన్ పార్ట్నర్ షిప్ యాక్టు, 1932 (1932లోని 9వ చట్టము), (5) రైల్వే ప్రాపర్టీ (అన్ లాఫుల్ పొజెషన్) యాక్టు, 1966 (1966లోని 29వ చట్టము) మరియు (6) ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్రాపర్టీ యాక్టు,

1882 (1882లోని 4వ చట్టము) లయొక్క తెలుగు అనువాదములు, రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదము లోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావింప వలెను.

# ప్రొవిన్షల్ లఘు వ్యాజ్య న్యాయస్థానముల చట్టము, 1887.

## 1887 లోని 9వ చట్టము.

(24 ఫిబ్రవరి, 1887)

ప్రెసిడెన్సీ పట్టణముల వెలుపల స్థాపించబడిన లఘు వ్యాజ్య న్యాయస్థానములకు సంబంధించిన శాసనమును ఏకీకరించి, సవరించుటకైన చట్టము.

బెంగాలులోని ఫోర్ట్ విలియమ్‌లోను, మద్రాసులోను, బొంబాయిలోను గల ఉన్నత న్యాయస్థానములకు తత్సమయమున గల సాధారణ ఆరంభిక సివిలు అధికారితా స్థానిక హద్దులకు వెలుపల స్థాపించబడిన లఘు వ్యాజ్య న్యాయస్థానములకు సంబంధించిన శాసనమును ఏకీకరించి సవరించుట ఉపయుక్తమైనందున, ఇందుమూలముగా ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:

## అధ్యాయము — I

## ప్రారంభిక

1. (1) ఈ చట్టమును ప్రొవిన్షల్ లఘు వ్యాజ్య న్యాయస్థానముల చట్టము, 1887 అని పేర్కొనవచ్చును. నామము, విస్తరణ, ప్రారంభము.

(2) ఇది 1956 నవంబరు 1వ తేదీకి అవ్యవహిత పూర్వము 'బీ' భాగము రాజ్యములలో చేరి యున్న రాజ్యక్షేత్రములు మినహా యావద్భారత దేశమునకు విస్తరించును, మరియు

(3) ఇది 1887, జూలై మొదటి దినమున అమలులోనికి వచ్చును.

2. x x x x x x x x x x

3. ఈ చట్టములోనిదేదియు— వ్యావృత్తులు.

(ఏ) ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము వేయబడిన ఏదేని దావాలో ఈయబడిన డిక్రీకి పూర్వపు, లేక తరువాతి ఏ చర్యలకైనను; లేక

(బీ) సివిలు స్వభావపువగు ఋణములు, లేక ఇతర క్లెయిములకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద ఒక మేజిస్ట్రేటు యొక్క, లేక మద్రాసు కోడు నిబంధనల క్రింద గ్రామ మునిసిఫ్‌ల లేదా గ్రామ పంచాయతీల యొక్క, లేక దక్కను వ్యవసాయదారుల పరిహార చట్టము, 1879 క్రింద గ్రామ మునిసిఫ్‌ల యొక్క అధికారితకు; లేక 1879 లోని 17వ చట్టము

(సీ) సివిలు ప్రక్రియా స్మృతి కానట్టి ఏదేని స్థానిక శాసనమునకు లేక ఏదేని ప్రత్యేక శాసనమునకు; 1882 లోని 14వ చట్టము

భంగము కలిగించునదిగ అన్వయించబడరాదు.

4. ఈ చట్టములో, విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్య మేదేని ఉన్ననే తప్ప, "లఘు వ్యాజ్య న్యాయస్థానము" అనగా ఈ చట్టము క్రింద ఏర్పాటు నిర్వచనము.